ప్రజాశక్తి

గురువారం 14 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు | ఎన్‌టీఆర్ | కృష్ణా

మూడు ముళ్ల బాల్యం

- ఉమ్మడి కృష్ణా జిల్లాలో పెరుగుతున్న బాల్య వివాహాలు
- 248 వివాహాలను అడ్డుకున్న అధికారులు
- పట్టణ ప్రాంతాల్లోనూ నమోదవుతున్న వైనం
- గుడివాడ, మచిలీపట్నం, తిరువూరుల్లో ఎక్కువ కేసులు



ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఆటపాటలు... కేరింతలు... తుళ్లింతలు... గిల్లికజ్జాలు...అందమైన ఊహలు... ఇలా ఎన్నో మధురానుభూతుల్లో సాగాల్సిన బాల్యం వివాహ బంధంలో బందీగా మారిపోతుంది. పెళ్లంటే ఏమిటో కూడా తెలియకుండానే చిన్నారుల జీవితాలు శిథిలమైపోతున్నాయి. విద్యా కేంద్రమైన విజయవాడ లాంటి పట్టణాల్లోనూ బాల్య వివాహాలు భారీగా నమోదవుతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఎక్కడికక్కడ అధికారులు ఆపుతున్న బాల్య వివాహాలు పదుల సంఖ్యలో ఉంటే ఇక అధికారులకు తెలియకుండా జరుగుతున్నవి ఎన్నో ఎవరికీ అంతుచిక్కడంలేదు. బాల్య వివాహాలతో బాలల ఆరోగ్య, మానసిక ఎదుగుదల, పుట్టే పిల్లలకు ప్రమాదం పొంచి ఉంది. తల్లిదండ్రుల్లో అవగాహన లేమి, ఆర్థిక, సామాజిక పరిస్థితులు బాల్య వివాహాల వైపు మొగ్గేలా చేస్తున్నాయి.

స్వాతంత్ర్యం సిద్ధించి 77 సంవత్సరాలు గడుస్తున్నా బాల్య వివాహాలను రూపుమాపడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి. బాల్య వివాహాలపై ప్రజల్లో చైతన్యం కల్పించి వాటిని పూర్తి స్థాయిలో అరికట్టడానికి చేపడుతున్న చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీగా బాల్య వివాహాలు వెలుగులోకి రావడమే దీనికి నిదర్శనం. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 2021 నుంచి (మిగతా 6లో)

కృష్ణాజిల్లా డిఆర్‌ఒగా వెంకటరమణ బాధ్యతలు

వెంకటరమణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారిగా పి.వెంకటరమణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేసిన డిప్యూటీ కలెక్టర్ల బదిలీల్లో భాగంగా అనకాపల్లి జిల్లా డిఆర్ఒగా పనిచేస్తున్న వెంకటరమణ కృష్ణాజిల్లాకు బదిలీ అయ్యారు. ఇప్పటివరకు కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన ఎం.వెంకటేశ్వర్లును ఏలూరు జిల్లాకు బదిలీ చేశారు. వెంకటేశ్వర్లు 2020 ఆగస్టు 20వ తేదీన కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండి మూడేళ్ల పాటు ఇక్కడ విధులు నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణను కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు కలిసి అభినందనలు తెలిపారు.

అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ రాజాబాబు

సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'

కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారం చూపేందుకే 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని కృష్ణాజిల్లాలో మండల స్థాయిలో తొలిసారిగా ఉంగుటూరులోని స్త్రీ శక్తి భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తాజా ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో ప్రతి బుధ, శుక్రవారాల్లో మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడి సమస్య తెలుసుకొని తగిన విచారణ నిర్వహించి పరిష్కారం చూపడమే లక్ష్యమన్నారు.బ ఆన్‌లైన్లో 38, మ్యానువల్‌గా 20 అర్జీలు అందాయని చెప్పారు. ఉంగుటూరు మండలంలో ఇప్పటి వరకు (మిగతా 6లో)

నేడు కృష్ణా వర్సిటీకి గవర్నర్

'మందలి'కి గాడిచర్ల అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కృష్ణా విశ్వవిద్యాలయానికి గురువారం రానున్నారు. ఉదయం 9:45 గంటలకు విజయవాడ రాజ్ భవన్ నుండి గవర్నర్ బయలుదేరి విశ్వవిద్యాలయానికి 10.45 గంటలకు చేరుకుంటారు. అనంతరం 11 గంటలకు జరిగే స్వాతంత్ర సమరయోధులు, గ్రంథాలయ ఉద్యమ నిర్మాత, సామాజిక ఉద్యమకారులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు అవార్డు ప్రదానోత్సవ సభలో పాల్గొంటారు. ఈ మేరకు బుధవారం కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.జ్ఞానమణి మాట్లాడుతూ గాడిచర్ల హరిసర్వోత్తమరావు 140వ జయంతి వేడుకల సందర్భంగా మాజీ ఉపసభాపతి, అధికార భాష సంఘం మాజీ అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్‌కు గాడిచర్ల అవార్డును గవర్నర్ అందజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రరెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజబాబు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ డా. బ్రహ్మాచారి, గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు కె.చంద్రశేఖర, సమన్వయకర్త గుత్తికొండ సుబ్బారావు పాల్గొన్నారు.

తిరువూరు సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

విద్యుత్ ఛార్జీల మోతపై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు

... వార్త మెయిన్‌లో

ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా అంబేద్కర్ స్మృతివనం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-విజయవాడ

ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా విజయవాడలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. భారత రాజ్యంగా ముసాయిదా ప్రతులు ఆమోదం పొందిన నవంబర్ 26న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంబేద్కర్ స్మృతివనాన్ని జాతికి అంకితం చేయనున్నారని చెప్పారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ స్మృతివనం పనులను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్లతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా విగ్రహం ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న అంబేద్కర్ విగ్రహం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుందన్నారు. ప్రతిరోజూ దాదాపు 500 మందిపైగా కార్మికులు పనుల్లో నిమగ్నమవుతున్నారని తెలిపారు. సుమారు రూ.400 కోట్లతో నిర్మించే విగ్రహానికి తుది మెరుగులు దిద్దాల్సి ఉందన్నారు. ఒక హాల్లో అంబేద్కర్ జీవిత చరిత్రకు చెందిన చిత్రాలను ప్రదర్శించేలా మినీ థియేటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, మిగిలిన మూడు హాల్స్‌లో అంబేద్కర్ బాల్యం, విద్య, ఉద్యోగం, రాజకీయ జీవితం, పోరాటం రాజ్యాంగ నిర్మాణంలోని ఘట్టాలకు సంబంధించిన ఛాయ చిత్రాలను, వస్తువులను ప్రదర్శించేందుకు మ్యూజియంను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐఐసీ చీఫ్ ఇంజనీర్ నరసింహారావు, జోనల్ మేనేజర్ సీతారాం, డిప్యూటీ జోనల్ మేనేజర్ రహీమ్, కెపిసి ప్రాజెక్టు డైరెక్టర్ పి.వాసుదేవరావు, ప్రాజెక్ట్ మేనేజర్లు కె.కృష్ణమోహన్, జావీద్ పాల్గొన్నారు.

స్మృతివనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నాగార్జున, అధికారులు

ఇఒపిఆర్‌డిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల విస్తరణ అధికారిగా బి.శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఈయన పెనమలూరు మండలం చోడవరం నుండి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఆ స్థానంలో ఉన్న శంకరరావు ఎంపిడిఒగా ఉద్యోగోన్నతిపై ఆగిరిపల్లి వెళ్లారు.

వర్గీకరణ కోరుతూ రిలే దీక్షలు

ప్రజాశక్తి - మైలవరం : పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లాది వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిందని ఎప్పటికీ తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంకొల్లు జమలయ్య, నాగేశ్వరరావు, బాలస్వామి, రమేష్, కళ్యాణ్ణు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ఈ నెల 18 నుంచి 22 వరకు జరుగు ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి బుధవారం రెండో రోజు మండలంలోని తిరుమలగిరి గ్రామ ఎంఆర్‌పిఎస్ కమిటీ నాయకులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు బిల్లు పెట్టి బిజెపి పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షలలో కూర్చున్న వారిలో మార్కపుడి బాబు మాదిగ, మగ్గం స్వతంత్రరావు మాదిగ, తదితరులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జ్ మంద పిచ్చయ్య మాదిగ, నియోజకవర్గ కన్వీనర్ మాతంగి దావీదు మాదిగ, మండలం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎస్సీ ఛైర్మన్ పర్యటన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 15వ తేదీ మధ్యాహ్నం 3.30 కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ విజయవాడ రోడ్‌లో గల ఫిష్ ఆంధ్ర' మినీ అవుట్లెట్ వద్దకు విచ్చేస్తున్నట్లు దళిత సంఘాల ఐక్యవేదిక ఆహ్వానితులు కరిసే మధు తెలిపారు. దళిత సంఘాల ఐక్యవేదిక ఆహ్వానం మేరకు ఫిష్ ఆంధ్ర' మినీ అవుట్లెట్ నుండి ఎస్‌జిఎస్ కాలేజీ మీదుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ర్యాలీగా బయలుదేరి పట్టణ ప్రధాన కూడలి నుండి విలియంపేట, క్రిస్టియన్ పేట మీదుగా ర్యాలీని పూర్తిచేసుకుని ఫిష్ ఆంధ్ర' మినీ అవుట్లెట్ వద్ద సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో ఉన్న దళిత సోదరీ, సోదరీమణులు ఈ కార్యక్రమంలో పాల్గొని, దళిత ఐక్యత చాటి విజయవంతం చేయాలని మధు విజ్ఞప్తి చేశారు.

కార్యకర్త మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

వెంకటేశ్వర్లుకు నివాళి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండ లంలోని బలుసుపాడు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం ఎస్సీ కార్యకర్త గండమాల వెంక టేశ్వర్లు మంగళవారం మృతిచెందారు. బుధవారం మృతుని స్వగృహానికి వెళ్లి వారి భౌతికకాయాన్ని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం శ్రీ రఘురాం, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ సందర్శించి తెలుగుదేశం జెండాను కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు.

టిడిపి ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు

చంద్రబాబు నాయుడు అరెస్టు, రిమాండ్‌కు నిరసనగా పలుచోట్ల ఆందోళనకు దిగిన నాయకులు

ప్రజాశక్తి మైలవరం : కక్ష సాధింపు కోసం అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ విరుద్ధంగా సిఎం జగన్ వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను నిరసిస్తూ బుధవారం స్థానిక విజయవాడ బస్‌స్టాప్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దీక్షా శిబిరం ఏర్పాటుపై పోలీసులు అభ్యంతరం తెలపడంతో టిడిపి నాయకులు నిరసన తెలిపారు. శాంతియుతంగా దీక్ష చేస్తున్న తమను అడ్డుకోవడం తగదని వాగ్వాదానికిదిగారు. ఈ శిబిరానికి కేశినేని చిన్ని విచ్చేసి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మైలవరం జి కొండూరు రెడ్డిగూడెం ఇబ్రహింపట్నం మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **తిరువూరు :** టిడిపి నాయకులు, కార్యకర్తలు తిరువూరు బోసుబొమ్మ వెంకట్రామా థియేటర్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, జడ్పీ మాజీ ఛైర్ పర్సన్ సుధారాణి లు బుధవారం ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సంకురాత్రి జాతర జనార్ధనరావు పట్టణ అధ్యక్షులు బొమ్మసాని మహేష్, తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు బుధవారం దీక్షలు నిర్వహించారు. తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తన కార్యాలయంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నిరాహారదీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న, నాగుల్ మీరా మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును ఖండించారు. దీక్షలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు, కార్పొరేటర్ ఉమ్మడి చంటి ,టీడీపీ నాయకులు కామా దేవరాజ్, గణపా రాము, తదితరులు పాల్గొన్నారు. పశ్చిమ టిడిపి కార్యాలయంలో బేగ్ సారధ్యంలో సామూహిక నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు యేదుపాటి రామయ్య, మరుపిళ్ల తిరుమలేష్, బొడ్డుపల్లి శ్రీనివాసరావు, పాల్గొన్నారు. తారాపేటలోని తన కార్యాలయంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా జలీల్‌ఖాన్ తదితరులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు. దీక్షల్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పట్టణం లోని రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం "బాబు కి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం" అంటూ రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలో వడ్డెల్లి సాంబశివరావు, కూర్చున్నారు. వీరిని పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా సర్పంచులు, మహిళా నేతలు, తెదేపా నేతలతో కలసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి దీక్షకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పోలీసులు తనపై, కార్యకర్తలపై పెట్టిన కేసులను, వారి తీరును నందిగామ మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య ఖండించారు. నందిగామ టిడిపి కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. **వన్‌టౌన్ :** వన్‌టౌన్ జైన్ దేవాలయంలో శ్రీ సంభవనాథ్ భగవాన్‌కు తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే 18 రకాల అభిషేకాలను ఆయన నివేదించారు. **విజయవాడ అర్బన్ :** తూర్పు నియోజక వర్గం శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు లిబాబుతో నేనులి కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ఆటోనగర్‌లోని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నందమూరి రామకృష్ణ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ చంద్రబాబు అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సిమెన్స్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని ఆ సంస్థ ద్వారా రాష్ట్రంలోనీ వేలమంది నిరుద్యోగులకు యువతకు సాంకేతిక శిక్షణను ఇచ్చి దేశ విదేశాల్లోని కంపెనీలలో వేలు లక్షల జీతాలు పొందే విధంగా శిక్షణ ఇప్పించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిగురుపాటి అశోక్ బాబు, గద్దె అనురాధ, చెన్నుపాటి గాంధీ, కోనేరు శ్రీధర్ మాజీ మేయర్, గన్నే అన్న, గారపాటి శ్రీనివాస్ ఎన్టీఆర్ మనవడు, టిడిపి శ్రేణులు 150 టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో కమల సెంటర్‌లో బుధవారం మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యలమంచిలి రాఘవ ఆఫీస్ వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి నిరాహార దీక్షను చేపట్టారు.

మైలవరంలో...



తిరువూరులో...

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో...

పశ్చిమ నియోజకవర్గంలో...

దుర్గమ్మను దర్శించుకున్న ఎంపి గురుమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి బుధవారం అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ మర్యాదలతో లయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

ఎంపి స్నేహితుడు అమర్ రాజేష్ రూ. 10 లక్షలు విరాళం

ఎం.పి స్నేహితుడు నగరం అమర్ రాజేష్ (దొడ్డేనకుండి ఇండస్ట్రియల్ లే ఔట్, బెంగళూరు వాస్తవ్యులు) అమ్మవారి దేవస్థానానికి విరాళముగా రూ.10 లక్షలు (అక్షరాలా పది లక్షల రూపాయలు) చెక్కును ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుని కలిసి ఎంపితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు ట్రస్ట్ బోర్డు సభ్యులు చింకా శ్రీనివాసులు ఉన్నారు.

విరాళం చెక్కు అందిస్తున్న ఎంపి గురుమూర్తి, స్నేహితుడు రాజేష్‌లు

బోనాలు ఇస్తున్న మహిళలు

ముత్యాలమ్మకు బోనాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: శ్రావణమాసం వేడుకల్లో భాగంగా పట్టణంలోని మార్కండేయ బజార్‌లో గల శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో శ్రావణమాసం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కోదాడ రోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి మహిళా నేతలు, కార్యకర్తలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళలు ఊరేగింపుగా ప్రధాన వీధుల గుండా బయలుదేరి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ముత్యాలమ్మ గుడిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సామినేని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని మెయిన్ బైపాస్ రోడ్‌లో మంగళవారం రాత్రి కురిసిన వర్షాలకు పెద్ద పెద్దగుంటలతో నిండిన రోడ్‌లో వాహనాలు దిగబడిపోవటం గమనించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) బుధవారం స్పందించారు. జెసిబి తెప్పించి గ్రావెల్‌తో దగ్గరుండి గుంతలు పూడ్పించారు. ఆ రోడ్డులో వాహనాలు తిరిగే పరిస్థితి లేదని వచ్చిన వాహనాలు వెనక్కి వెళ్ళిపోతున్నాయని, అది చూసి దగ్గర ఉండి సొంతంగా గుంతలు పూడ్చి రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. ప్రజలకు, వాహన దారులకు ఇబ్బందులు లేకుండా చేసిన ఇంట్ నారి చిన్నా ను అందరు అభినందిస్తున్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్ 147వ సచివాలయం పరిధిలో నివాసముంటున్న బేవర వెంకటలక్ష్మి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 12వ తేదీ మృతిచెందింది. ఈ సందర్భంగా ఆమెకు వైసిపి బీమా పథకం తరపున దహన సంస్కారాలకు ప్రభుత్వం తరపున రూ.10 వేలు నగదు ఆమె భర్త బేవర నారాయణకు బుధవారం కార్పొరేటర్ గోదావరి గంగ, గోదావరి బాబు 147వ సచివాలయం కన్వీనర్ మద్దిరాల కమలకరరావు, సచివాలయం అడ్మిన్ గాయత్రి, వలేంటీర్ ఉదయకుమారిలు అందజేశారు.

రూ. 10 వేలు అందజేస్తున్న కార్పొరేటర్

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
గురువారం 14 సెప్టెంబర్ 2023

నూతన పింఛన్ల పంపిణీ

పెడనలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

కలెక్టరేట్ : కులమతాలు రాజకీయ పార్టీలకతీతంగా అర్హతలు ప్రామాణికంగా చేసుకుని ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందజేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కొనియాడారు. బుధవారం పెడన మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పెడన పట్టణంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి గౌరవ జోగి రమేష్ స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 0 మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి, వైస్ చైర్మన్లు ఎండి ఖాజా, జ్యోతి, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఏసుబాబు, వైసీపీ పట్టణ అధ్యక్షులు బండారు మల్లి, వైసిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయుబ్ ఖాన్, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్లు బాబూలాల్, చంద్రబాబు, రాహితున్నిసా, కోమట్ల అనిల్, తిప్పా లక్ష్మీ నరసమ్మ, అబ్దుల్ మాలిక్, పిచ్చుక సతీష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా నూతనంగా అర్హత కలిగిన 48 మందికి 1,30,750 రూపాయలు నగదు గన్నవరం గ్రామ సచివాలయంలో బుధవారం అర్హులకు అందించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ అర్హులైన వారందరికీ పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో గ్రామంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు జరుగుతు న్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి మౌనిక, పంచాయితీ వార్డు మెంబర్ లు మూల్పూరు మాధవన్, దుర్గ ప్రసాద్ , నాగమణి గ్రామ సచివాలయం సెక్రటరీ మౌనిక పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో నూతనంగా మంజూరు చేయబడిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గ్రామపం చాయతీ కార్యాలయం వద్ద జరిగింది. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి చేతుల మీదుగా కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్లు అందచేశారు. సెక్రటరీ పేర్ని మాధవేంద్రరావు, ఆయా క్లస్టర్ల లబ్ధి దారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండలం గూడూరు గ్రామంలోని సొసైటీ కల్యాణ మండపం నందు బుధవారం వైస్సార్ పింఛను కానుక పంపిణీ జరిగింది. గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూధనరావు అధ్యక్షతన జరిగిన. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి జోగి రమేష్ 251 మంది లబ్ధిదారులకు పింఛన్ లను పంపిణి చేశారు. జడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, స్టేట్

చల్లపల్లిలో...

గుడ్లవల్లేరులో..

ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి. కామేశ్వరరావు, కె డి వీసి సి బ్యాంక్ డైరెక్టర్ తలుపుల. వెంకట కష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి, గుడ్లవల్లేరు :** వైయస్సార్ కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పడ్లమన్నాడు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగా వచ్చిన 35 మంది లబ్ధిదారులకు పె న్షన్లు అందజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతిలత, ఉపసర్పంచ్ రాంబాబు ,ఎంపీటీసీ దిలీప్ కుమార్, వ్యవసాయ సలహా మండల సభ్యుడు పి.ప్రభాకర్ రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయటమే ప్రభుత్వ లక్ష్యమని విజరంపాడు గ్రామ సర్పంచ్ కొమ్మ వెంకటేశ్వర రావు (బాబు) అన్నారు. బుధవారం నూతనంగా పెన్షన్లు పంపిణీ చేశారు. వార్డు వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ఫోన్ పే చేస్తానని నగదుతో ఉడాయింపు

ప్రజాశక్తి-చల్లపల్లి : ఎదుటి వాళ్ళను మోసం చేసి డబ్బు ఎలా సంపాదించాలి అనే కోణంలో దొంగలు కొత్త కొత్త మార్గాలు ఎన్ను కుంటున్నారు. చల్లపల్లిలో కొత్త రకం దొంగతనం మొదలైంది. మంగళవారం రాత్రి గ్రామ సచివాలయం-1 నూతన భవనం ఎదురుగా ఉన్న లిమా నూనె గానుగకు ఒక వ్యక్తి వచ్చి ఐదు కిలోల కూర తెలగపిండి, రెండు కిలోల పప్పు నూనె ప్యాక్ చేయించాడు. డబ్బులు ఫోన్ పే చేస్తానని చెప్పాడు. దుకాణదారు అంగీకరించటంతో మరో నగదు రూపంలో రూ.1100లు కావాలని, అవి కూడా కలిపి ఫోన్ పే చేస్తానని నమ్మించాడు. ఫోన్ పే చేస్తున్నట్లు కాసేపు నటించి, రూ.1100 తీసుకుని ఇవి ఒకచోట ఇవ్వాలి. ఇప్పుడే వస్తానని చెప్పి ఫోన్ పే చేయకుండా, డబ్బులు తీసుకుని చల్లగా జారుకున్నాడు. సరుకు కోసం వస్తాడని ఎదురు చూస్తున్న షాపు నిర్వాహకుడు మోసపోయినట్లు గుర్తించి లబోదిబో అన్నాడు. ఇదే తరహాలో లక్ష్మీపురం పంచాయతీ శివారు రామానగరంలో ఇద్దరు వ్యాపారులను ఒక వ్యక్తి మోసం చేసి డబ్బు తీసుకుని పరారయ్యాడు.

గల్లంతైన వ్యక్తి కోసం వెతుకుతున్న దృశ్యం

కాలువలో పడి వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి-పెదపారుపూడి : ఒక వ్యక్తి కాలుజారి కాలువలో పడి గల్లంతైగన ఘటన మండలంలోని పాములపాడు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. తాహసిల్దార్ నాగభూషణం తెలిపిన వివరాలు ప్రకారం దోసపాడు చానల్లో పాములపాడు వంతెన మీద నుంచి దోసపాడు గ్రామానికి చెందిన చెక్కిరాల హనుమంతరావు ప్రమాదవశాత్తు కాలుజారి కాలువల పడిపోయాడన్నారు. ఎంత గాలించిన నాగభూషణం ఆచూకీ దొరకలేదని, గురువారం ప్రత్యేక బృందాన్ని పిలిపిస్తున్నట్లు తెలిపారు. ఫైర్ సిబ్బంది, ఎస్సై పి నాగకళ్యాణి, సెక్రటరీ సాగర్ రాణి వెతికారు.

బాల్య వివాహాలు అరికట్టాలి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : బాల్యవివాహాలు, లైంగిక దాడులు, బాలికల అక్రమ రవాణా అరికట్టాలని విజన్ ఫర్ ఏషియా ఫీల్డ్ ట్రైనర్ దాకూరి డేవిడ్ అన్నారు.బాపులపాడు మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో బుధవారం మై ఛాయిస్ ఫౌండేషన్ సౌజన్యంతో విజన్ ఫర్ ఏషియా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు తోట వెంకట నాగేశ్వరరావు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మన చుట్టుపక్కల జరుగుతున్న విషయాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా బాల్యవివాహాలు, లైంగిక దాడులు విషయాలు ఎదుర్కొన్నప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4198588కు ఫోన్ చేసి సంప్రదించాలని సూచిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి నాగేశ్వరరావు, గ్రామ మహిళా పోలీస్ డి.భవానీ, బి. సత్యవతి, ఎం.స్వాతి, రీజన్ ఫర్ ఏషియా ఫీల్డ్ వర్కర్స్ కె.పవన్ కుమార్, టి.మనోహర్, పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఎస్వీఎల్ కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ నైపుణ్య శిక్షణ అభివద్ధి సంస్థ(ఏపీ ఎస్ ఎస్ డిసి) ఆధ్వర్యంలో అవనిగడ్డ లోని ఎస్వీఎల్ కళాశాలలో ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు అభివద్ధి అధికారి ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కార్యాలయం వద్ద ఇందుకు సంబంధించిన బ్రోచర్ని ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, హిటోరో ల్యాబ్స్, గోల్డ్ ఫ్రెండ్స్ జ్యూయలర్, ఇండస్ట్రీస్ ఫక్ బిక్స్ సొల్యూషన్స్, ఇన్నోవార్స్ సర్వీసెన్, అపోలో ఫార్మసీ, వరుణ్ మోటార్స్, నవత ట్రాన్స్పోర్ట్, మిత్ర ఆటో ఏజెన్సీ, అపెక్స్ సొల్యూషన్స్, డి మార్ట్, ఏటీఎం ఫ్లిపార్ట్ 13 ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటారని చెప్పారు. ఈ ఉద్యోగాలకు 10వ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమో, ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ బిటెక్ పీజీ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి రూ 9 వేల నుండి 30 వేల వరకు వేతనములతో పాటు ఇతర సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంటాయని చెప్పారు. 15న జరిగే జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులను ఎంపిక చేసి వారికి ఇంటర్వ్యూలు కూడా నిర్వహించనున్నట్లు

జాబ్ మేళా బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే , వైసీపీ నాయకులు

శ్రీనివాసరావు చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కళాశాలలోని వెబ్సైటుకు పోస్ట్ చేసి ఇతర వివరాల కొరకు జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ అధికారికి ఫోన్ చేసి సంప్రదించవలసిందిగా శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా నైపుణ్య అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం ఛానల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, కొండవీటి మురళి తదితరులు పాల్గొన్నారు

మచిలీపట్నం ఎస్ఐగా అర్జున్

కలెక్టరేట్ : మచిలీపట్నం పోలీసు స్టేషన్ ఎస్ఐగా అర్జున్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో ఎస్ఐల బదిలీలలో భాగంగా పెనమలూరు ఎస్ఐగా పదవీ బాధ్య తలు నిర్వర్తిస్తున్న అర్జున్ రాజు మచిలీపట్నం బదిలీపై వచ్చారు.

శేషగిరిరావుకు నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటశాల మండలం దాలిపర్రు గ్రామ ప్రముఖ రైతునాయకులు, కెసిపి చెక్కర కర్మాగారం కార్మిక సంఘం అధ్యక్షులు మిక్కిలినేని పాపారావు రెండవ కుమారుడు మిక్కిలినేని శేషగిరిరావు అనారోగ్యంతో మరణించారు. దాలిపర్రు వారి స్వగహంలో పార్థివదేహాన్ని మాజీ శాసనసభ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ బుధవారం సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఘంటశాల, చల్లపల్లి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, మోర్ల రాంబాబు, ఐనపూడి భానుప్రకాష్, పరుచూరి సుభాష్ చంద్రబోస్, గొర్రెపాటి వెంకట రామకష్ణ, పరిశె చలపతిరావు, వేమూరి రమేష్, దిరిశం వెంకట్రావు, వేమూరి శివరామకష్ణ, కాకుమాను రంగారావు, వీరమాచినేని భవాని ప్రసాద్, డాక్టర్ శివప్రసాద్, వేమూరి రమేష్, మద్దిపట్ల పిచ్చేశ్వరావు తదితరులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న మండలి బుద్ధప్రసాద్

'జగనన్న ఆరోగ్య సురక్ష'కు సిద్ధం కావాలి : కలెక్టర్

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్,తదితరులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 30 నుంచి ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు, జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్ తో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమ నిర్వహణపై జిల్లా వైద్యాధి కారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుకు గ్రామాలతో పాటు పట్టణాలలో వైద్యులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లను సిద్ధం చేయాలన్నారు. ఇటీవల విజయవంతంగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం మాదిరిగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసి సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా రూపుదిద్దాలన్నారు. ఈ కార్యక్రమం 5 దశలలో జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 30న హెల్త్ క్యాంపు ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమం ప్రారంభం కావడానికి 15 రోజులు ముందు అనగా సెప్టెంబర్ 15 నుంచి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గ్రామంలోని ఇంటింటిని సందర్శించి కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను సేకరించాల్సి ఉంటుం దన్నారు. సేకరించిన ఆయా వివరాల ఆధారంగా ఆ రోజు హెల్త్ క్యాంపులో వైద్యం అవసరమైన వారికి డాక్టర్ల చేత చికిత్స చేసి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఆయా మండలాల ఎంపీడీవోలు, తాసిల్దారులు ఈ మెడికల్ క్యాంప్ నిర్వహణ బాధ్యతలు తీసుకుంటారని వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. జీ.గీతాబాయి, ఐసిడిఎస్ పీడీ ఎస్.సువర్ణ, డీపీఓ నాగేశ్వరనాయక్, డీఈఓ తాహెరా సుల్తానా, ఇతర అధికారులు కలెక్టర్ తో పాటు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్ 68,69,70,71,72 సచివాలయాలలో నూతనంగా మంజూరు అయిన 60 పెన్షన్లను డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు నేతృత్వంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్‌తో కలిసి పింఛను డబ్బుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... సిఎం వైఎస్‌జ గన్మోహన్‌రెడ్డ పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమపాళ్లలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ నాయక్, సుజాత, జై కేర్, నాగబాబు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతుల మీదుగా బుధవారం 29వ డివిజన్‌లో నూతన పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. **ఇబ్రహింపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం రెండు, నాలుగులలో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐదో డివిజన్ కౌన్సిలర్ మొగిలి దయా, 28వ డివిజన్ కౌన్సిలర్ నాగరాజుకుమారి, 9వ డివిజన్ కౌన్సిలర్ నాగ భవాని, వైసిపి నాయకులు కుమ్మరి శీను పాల్గొన్నారు. **వీరులపాడు :** రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఎంపిపి కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో గ్రామ వార్డు సచివాలయం వద్ద నూతనంగా మంజూరైన వైయస్సార్ పెన్షన్ కానుకను లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. **వన్‌టౌన్ :** వైసిపి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పింఛన్లు 47వ డివిజన్ 146, 147,148,151 పరిధిలోని అర్హులైన 22 మందికి లబ్ధిదారులకు కె.ఎల్‌రావు నగర్ 147వ సచివాలయంలో కార్పొరేటర్ గోదావరి గంగ చేతులమీద బుధవారం పంపిణీచేశారు. **గంపలగూడెం:** నూతనంగా మంజూరైన పింఛన్లను గ్రామంలో సర్పంచ్ ఎంపిటిసితో పాటు గ్రామ ముఖ్య నాయకులు అందజేశారు. వినగదప గ్రామంలో 43 మందికి అందజేసినట్లు గ్రామ సర్పంచ్ చిమతా ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మేచినేని నాగమల్లేశ్వరరావు, ఎంపిటిసి సభ్యురాలు పగడాల పద్మ, పి ఎ సి ఎస్ సభ్యులు పెమ్మిరాజు ఆంజనేయులు తదితరులు ఉన్నారు. **నందిగామ :** నందిగామ మండలం కేతవీరునిపాడు గ్రామంలో లబ్ధిదారులకు కొత్త పెన్షన్ పంపిణీ చేశారు. నందిగామ మండల అధ్యక్షురాలు అరిగెల సుందరమ్మ, గ్రామ సర్పంచ్ నెలకుదుటి శిరీష పింఛన్ పంపిణీ చేశారు.**మైలవరం :** నూతనంగా మంజూరైన పింఛన్లను 46 పింఛన్లను సర్పంచ్ బలగాని శ్రీనివాసరావు అందజేశారు. **రెడ్డిగూడెం :** అర్హత ఉండి పింఛన్లు రానివారు ఉంటే వాలంటీర్ నేరుగా సచివాలయ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేస్తే పైసా అవినీతి లేకుండా సేవలంది స్తారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన పెన్షన్లు అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.**(ప్ర.వి)**

వన్‌టౌన్‌లో...

విజయవాడ 15వ డివిజన్‌లో ...

ఇబ్రహింపట్నంలో...

వీరులపాడులో...

రెడ్డిగూడెంలో...

44వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

శంకుస్థాపనలో పాల్గొన్న కార్పొరేటర్

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 44వ డివిజన్ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఆ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. బుధవారం 44వ డివిజన్‌లోని నాలుగు స్తంభాల సెంటర్ నాగేంద్ర స్వామి కొండపైన రూ.17 లక్షల వ్యయంతో ఆర్‌సిఎం చర్చి కొండ వరకు వెళ్లేలా రోడ్డు, రిటైనింగ్ వాల్, కాలువల నిర్మాణానికి కార్పొరేటర్ కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ కొండ ప్రాంత ప్రజలకు అవసరమైన రీతిలో రోడ్లు, మెట్లు, డ్రైన్లు, రిటైనింగ్ వాల్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో తాము డివిజన్ అభివృద్ధి కోసం కషి చేస్తున్నట్లు వివరించారు. వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ 44వ డివిజన్ అభివద్ధి కోసం అహర్నిశం కషి చేస్తున్నామని చెప్పారు. పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరంకి సత్యనారాయణ, కుంభ జోజి, గుంజ కొండలరావు, కాంట్రాక్టర్ నరెడ్ల రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన సామినేని

ఐదో వార్డులో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రానున్న రోజుల్లో పట్టణంలో ఎక్కడా మట్టి రోడ్లు లేకుండా అన్ని వార్డ్‌ల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని 5వ వార్డ్ 2వ వీధిలో 15 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు, డ్రైనేజ్, 8 లక్షల రూపాయలతో 100 కెవి ట్రాన్స్ ఫామ్‌ను బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణంలోని ఏ వార్డు నుండి ఫిర్యాదులు రాకుండా ప్రత్యేక కార్య చరణతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు 15 లక్షల రూపాయలతో డ్రైనేజీ రోడ్డు, 8 లక్షల రూపాయలతో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, సాదుపాటి రాజు, మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

ఫైర్ సిబ్బంది సాయంతో ఆవు క్షేమం

కాల్వలో పడిన ఆవు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ముక్త్యాల రోడ్‌లోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఎదురుగా కాల్వలో బుధవారం ఆవు పడిపోయింది. ఆవును బయటికి తీసుకొచ్చేందుకు స్థానికులు ప్రయత్నించి నప్పటికీ ఆవు బయటకు రాకపోవడంతో ఫైర్‌స్టేషన్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి ఆవును పట్టణ మున్సిపల్ సిబ్బంది, స్థానికులు సహకారం అందించి ఒడ్డుకు చేర్చారు.

ట్రెండ్స్ షోరూమ్ ప్రారంభం

నూతన షోరూమ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఫుట్‌వేర్, యాక్ససరీస్‌లో ప్రత్యేక షోరూమ్ రిలయన్స్ ట్రెండ్స్ నూతన షోరూమ్ ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.ఎం.ఈశ్వర్ కుమార్ తెలిపారు. విజయవాడ సత్యనారాయణపురంతో పాటు గుడివాడ నందు నూతన స్టోర్‌లను ప్రారంభించినట్లు తెలిపారు. షోరూమ్ ప్రారంభం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు కూడా అందిస్తున్నామని తెలియచేశారు. ఈట్రెండ్స్‌షోరూమ్ నందు ఆకర్షణీయమైన దుస్తులు, అందుబాటు ధరలలో లభ్యమవుతాయని అన్నారు. ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్, ఫ్యాషన్ యాక్ససరీస్, ఉంటాయన్నారు. ప్రారంభోత్సవంతో పాటుగా పండుగల సందర్భంగా కూడా ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురు ఉపాధ్యాయులకు ఘన సత్కారం జరిగింది. రెడ్డిగూడెం మండలం నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన కపావతి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కందుల గోపాలకష్ణ, మండలంలో సీనియర్ ఉపాధ్యాయులు తూనూరు బాల భాస్కరరావు, షారోను కుమారి తదితరులను యుటిఎఫ్ రెడ్డిగూడెం మండల శాఖ ఘనంగా సత్కరించింది. ఇది ఉపాధ్యాయుల ప్రతిభకు దక్కిన గౌరవంగా జిల్లా కార్యదర్శి పి.భవాని అన్నారు. మండల శాఖ అధ్యక్షులు పి.సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుదప ప్రధానోపాధ్యాయులు ప్రేమావతి, ఉపాధ్యక్షులు కట్టా రవి బాబు, కార్యదర్శులు భిక్షాలు, దస్తగిరి, రమేష్, చంద్రు, సౌజన్య, సంధ్య, రవికుమార్ పాల్గొన్నారు.

పేటలో గడపగడపకూ మన ప్రభుత్వం


గడపగడపకు మన ప్రభుత్వంలో సామినేని, తదితరులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: 2వ సచివాలయం 5వ వార్డులో బుధవారం రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని గుర్తు చేశారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తూ విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, సాదుపాటి రాజు, దువ్వల రామకష్ణ, ఎన్టీఆర్ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్, జిల్లా పార్టీ కార్యదర్శి చెరుకుమల్లి రాంబాబు, వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

వేదాద్రిని సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానానికి స్వామి వారిని దర్శించుకొనుటకు ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ కమిషనర్, రిటైర్డ్ అధికారి ఎం.పద్మ విచ్చేశారు. సదరు దేవస్థాన సిబ్బంది ఆమెను సాదరంగా ఆహ్వానించి ఆలయ అర్చకుచే ప్రత్యేక పూజలు జరిపించి స్వామి వారి శేష వస్త్రం, పట్టు వస్త్రములు సమర్పించి, ప్రసాదములు అందజేశారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహింపట్నం : 22వ వార్డు ప్రసాద్ నగర్‌లో ఇటీవల కురిసిన వర్షానికి నీళ్ల నిలబడి ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో సిపిఎం ఆధ్వర్యంలో ఈ సమస్యను మంగళవారం మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ దష్టికి తీసుకువెళ్ళగా వెంటనే సమస్యను పరిష్కరించమని కొండపల్లి మున్సిపల్ కమిషనర్‌ని ఆదేశించటం జరిగింది. శుక్రవారం కొండపల్లి మున్సిపల్ సిబ్బంది 200 పొక్లైన్ మిషన్ ఏర్పాటు చేసి పూడిక తొలగించే పని ప్రారంభించారు.

పొట్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహింపట్నం : మైలవరం ప్రాజెక్టు సిడిపిఒ ఆదేశాల మేరకు ఐబిఎం సెక్టార్ సూపర్ వైజర్ జి.రమాదేవి అవగాహన కార్యక్రమం గుంటుపల్లిలో నిర్వహించారు. గుంటుపల్లి ఫోర్ అంగన్వాడీ పరిధిలోని తల్లులకు పోషణ్ మా కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలు ఆవశ్యకత తెలియ జేస్తూ పంచాయతీ స్థాయిలో చిరుధాన్యాల వాడకం, ఉపయోగం గురించి తెలియ జేయడం జరిగినది అనంతరం చిరుధాన్యాల ఆవశ్యకత తెలియ జేస్తూ గృహాలు సందర్శిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కె.శివ కుమారి ఎఎన్ఎం ఆశా కార్యకర్త అంగన్వాడీ కార్యకర్త పి.భాగ్య లక్ష్మి అంగన్వాడీ హెల్పర్ సిహెచ్.సురేఖ, ఏరియాలోని తల్లులు పాల్గొన్నారు.

యువత కోసమే జాబ్‌మేళా

• ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సుల అధికారి బి.ప్రసాద్

ఉద్యోగ నియామకపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్ మేళా ఏర్పాటు చేయడం గర్వకారణమని ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సుల అధికారి బి.ప్రసాద్ తెలిపారు.కృష్ణా జిల్లా మచిలీపట్నం లో జిల్లా ఉపాధి కార్యాలయం (మోడల్ కెరీర్ సెంటర్), ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నోబుల్ కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇయర్ నెస్ట్ అధ్యక్షతన మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బి.ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్నా కషిని కొనియాడారు.అనంతరం జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి దేవరపల్లి విక్టర్ బాబు జాబ్ మేళా కి హాజరైన నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ ఆదేశాలను ప్రకారం ముమ్ముందు ఇలాంటి జాబ్ మేళా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామన్నారు. అదే విధంగా నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు అనేక కంపెనీల ప్రతినిధులు ఈ కార్య క్రమంలో పాల్గొనటం సంతోషకరంగా ఉందన్నారు. ఈ మినీ జాబ్ మేళాలో 109 మంది ఇంటర్వూలకు హజరవ్వగా వారిలో 29 మంది పలు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఈ మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాల కోసం ఎంపికైన యువతీ,యువకులకు యంగ్ ప్రోబిషన్ ఎస్.జయ రాజు చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర రావు,కళాశాల సిబ్బంది, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

ప్రజాశక్తి-గుడివాడ : అత్యవసర పరిస్థితుల్లో బిళ్ళ పాడుకు చెందిన చంద్రాల ఉషాకాల్యాణికి ఆపరేషన్ నిమిత్తం కావలసిన బీ పాజిటివ్ రక్తాన్ని అందించిన జనసేన సైనికుడు నాగరాజు ప్రాణదానం చేయడం అభినందనీయమని జనసేన నాయకుడు డా॥మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే నినాదంతో గుడివాడ పట్టణంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి యువత సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. యువత లేనిపోని అపోహాలు విడనాడి రక్తదానం చేసే ప్రాణాలు కాపాడాలని కోరారు. జనసేన నాయకులు నూనె అయ్యప్ప, చరణ్‌తేజ్, గంటా అంజి, సురేష్, కిరణ్ పాల్గొన్నారు.

కెకెఆర్ గౌతమ్ విద్యార్థిని ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడివాడ : ఇటివల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్‌లో గుడివాడ డాక్టర్ కెకెఆర్ గౌతమ్ హైస్కూలు విద్యార్థి కీర్తనచత్రియ మూడవస్థానం నిలచి బ్రాంచ్ మెడల్‌ను సాధించినట్లు బుధవారం గౌతమ్ హైస్కూలు ప్రిన్సిపల్స్ సత్యరామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థి కీర్తనచత్రియను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ మడక సత్యఅన్వేష్ పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన

సిఐపై చర్యలు తీసుకోవాలి : సర్పంచ్

ప్రజాశక్తి-గుడివాడ : దళితులపై దాడులు చేసిన 2టౌన్ సిఐ తులసిధర్‌పై పోలీసు ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోవాలని శంకరపాడు సర్పంచ్ కైలే సుబ్బారావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాల యం సమీపంలోని దళిత సంఘల కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో సర్పంచ్ కైలే సుబ్బారావు మాట్లాడుతూ చంద్ర బాబు అరెస్టును నిరసిస్తు టిడిపి, జనసేనల అధ్వర్యంలో జరిగిన బంద్‌లో జనసేన నాయకుడు దళిత నాయకుడు కోదమాల గంగాధరరావుపై 2టౌన్ సిఐ తులసిధర్ ఇష్టానుసారంగా పిడిగుద్దులతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యంలో బంద్‌లు, నిరసనలు చేయడం అంబేద్కర్ రచిన రాజ్యాంగంలో ఉందన్నారు. దళిత నాయకుడిపై ఇలాంటి దాడులు చేసిన వారిపై పోలీసు ఉన్నతధికారులు చర్యలతో పాటు ఎస్సీ.ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బట్టు కిరణ్, ఇంటూరి గంజేంద్ర, బోల్ల జాన్సీ, కింగ్, అందుగుల ఏసుపాధం పాల్గొన్నారు.

డిజిటల్ క్లాస్‌రూం నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎంపీ బాలశౌరి

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రతి మండలంలో ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధునాతన విద్య అందించే లక్ష్యంతో కషి చేస్తున్నట్లు మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. బుధవారం చల్లపల్లి మండలం కొత్తమాజేరు జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులు రూ.38 లక్షలు, ఎంపీ నిధులు రూ.5లక్షలతో డిజిటల్ క్లాస్ రూం నిర్మాణానికి ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శంకుస్థాపన చేశారు. ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు ఐఐటీ, ఐపీఎస్, ఐఏఎస్ స్థాయి విద్య అభ్యసించేందుకు అనువుగా పాఠశాల స్థాయిలో బలమైన ఫౌండేషన్ వేసేందుకు సైన్స్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి హైస్కూలుకు కేంద్రం నుంచి రూ. కోటి నుంచి రూ.2 కోట్ల వరకూ నిధులు తెచ్చి అభివద్ధి చేస్తామని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లేపల్లి లక్ష్మీనాచారమ్మ, ఎంపీటీసీ తమ్ము మనోజ్, పిఎసిఎస్ చైర్పర్సన్ ఆరజా శివశంకర్, గ్రామ ప్రముఖులు కల్లేపల్లి లక్ష్మీనారాయణ స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు

ఆశీలు వసూలు చేయడం తగదు

మాట్లాడుతున్న తుమ్మల లక్ష్మణస్వామి

• లారీ ఓనర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-గన్నవరం : సరుకులు రవాణా చేసేందుకు జిల్లాలో లారీల నుండి ఆశీల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ఈ వసూళ్లను నిలుపుదల చేయకుంటే ఆశీల పాటదారులపై పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడంతో పాటు హైకోర్టు ఎదుట నిలబెడతామని ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణస్వామి హెచ్చరించారు. బుధవారం గన్నవరం లోని సాయి లక్ష్మీ రోడ్ లైన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ఇచ్చిన జి. ఓ. ఆర్. టి నెంబర్ 551/2003 ప్రకారం లారీల నుండి ఆశీలు వసూలు చేయ వద్దని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని చెప్పారు. అయినప్పటికీ కొన్ని పంచాయితీలలో ఆశీల పేరుతో పాటదారులు లారీల యజమానుల నుంచి రోజుకు ఒక్కో దానికి 100 రూపాయల నుండి 300 రూపాయల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని చెప్పారు. తాము అనేకసార్లు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అధికారులకు, జిల్లా కలెక్టర్ దష్టికి ఈ సమస్య తీసుకువెళ్లేమని, వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పంచాయతీలలో లారీల నుండి ఆశీలు వసూలు చేయొద్దని చెప్పారని వివరించారు. అయితే గన్నవరం పంచాయతీ పరిధిలో ఆశీలు పాడుకున్న వ్యక్తులు వందల రూపాయలు అక్రమంగా లారీల నుండి వసూలు చేయడం జరుగుతు ందన్నారు. లారీ యజ మానులు అడ్డం తిరిగితే గొడవలకు దిగి కొట్టేందుకు సిద్ధమవు తున్నారని, దీనిపై పోలీస్ స్టేషన్లలో తాము కేసులు పెట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రభుత్వం, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడం వల్ల పాట దారులు సొంతంగా రసీదులు ప్రింటింగ్ వేయించుకుని లారీల నుండి సొమ్ము దండుకుంటున్నారని విమర్శించారు. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పాట దారులను హైకోర్టు ముందు నిలబెడతామని హెచ్చ రించారు. పంచాయతీ ఆశీల పాటదారులు హైకోర్టుతో పాటు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పరిగణలోకి తీసుకొని లారీల నుండి ఎటువంటి ఆశీలు వసూలు చేయకూడదని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా నాయకులు అన్నపురెడ్డి శివప్రసాద్ రెడ్డి, ది కష్టా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి వీర వెంకయ్య, కోశాధికారి పాలడుగు నరేష్, గన్నవరం నాయకులు శ్రీహరి రావు, చెరుకూరి వేణు, దేవి శెట్టి సూరిబాబు, వింత రవీంద్రారెడ్డి, సి.ఏ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర స్థాయి స్కూలు గేమ్స్, అండర్-17, 14 ఫెన్సింగ్ పోటీలకు బాలుర పాఠశాలకు చెందిన ఐదు గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధా న్యాయురాలు నిమ్మ గడ్డ రవీందర్ భవాని తెలిపారు.విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జిల్లా స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో అండర్17, 14 20. ఎంపిక జరిగినట్లు ఆమె తెలిపారు. ఈ ఎంపికలకు తమ పాఠశాల 8 వ తరగతి విద్యార్థి ఎం. అఖిల్ అండర్-17, అలాగే వి.దుర్గా మహేష్, ఎన్.మహేశ్. సర్ధార్థ. కె. సమర్పణీలు క్రీడా నైపుణ్యం ప్రదర్శించడంతో సెలెక్షన అయ్యారని చెప్పారు. వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు రవీంద్రన్ కానీ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 27 నుండి 29 వరకు కర్నూలులో జరుగబోయే ఆంధ్రప్రదేశ్ అంతర్లాల అండర్-17,14 విభాగంలో పాఠశాల క్రీడా పోటీలలో కష్టా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని ఆమె తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉత్తరు శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు రాజుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర పిబ్బంది అభినందించారు.

రోడ్డుపై ఉన్న కంకరగుట్టలు

రోడ్డుపైనే కంకరగుట్టలు

• వాహనదారుల ఇబ్బందులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు-గండిగుంట సర్వీసు రోడ్డులో కంకర గుట్టలుపోసి వ్యాపారం చేస్తుండటంతో వాహనాల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. జాతీయ రహా ఎక్కన కాటూరు రోడ్డు అండర్పాస్ సమీపం నుండి గండిగుంట, విజయవాడ వెళ్లే స రీసు రోడ్డులో కంకర, చిప్స్ వ్యాపారం చేసే అధికార పార్టీకి చెందిన వారు రోడ్డు పొడవునా పెద్ద గుట్టలు పోయడంతో వాహనాలు తప్పుకునే వీలు లేక వాహనాలు నడిపేవారికి అసౌకర్యం కలుగుతోంది. సర్వీసు రోడ్డును సొంత స్థలంగా వ్యాపారానికి వాడుకుంటూ వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగజేస్తున్నా అధికారులు పట్టిం చుకోపోవడం పట్ట ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారి పార్టీకి చెందిన వారు కావడంతో చర్యలు తీసుకునేందుకు రైతులు వెనుకాడుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

రహదారి వెంబడి దుర్గంధం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో రోజురోజుకీ ఆగిరిపల్లి-గన్నవరం రహదారి డంపింగ్ చెత్తతో దుర్గంధ భరితంగా మారుతుంది. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాలకి రోడ్లు గోతులమయం కావడంతో వాహనదారులు కష్టాలు చెప్పనలవిగా ఉన్నాయి. ఉన్నత అధికా రులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

రోడ్డుకు రెండువైపులా ఉన్న చెత్తాచెదారం

అగ్రిగోల్డ్ ఏజెంట్ల చలో విజయవాడకు అనుమతి లేదు : డిసిపి

ప్రజాశక్తి-విజయవాడ

అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ నెల 15న ఛలో విజయవాడ, జింఖానా గ్రౌండ్ లో శంఖారావ దీక్ష కార్యక్రమాలు నిర్వహించడానికి పిలుపునిచ్చారని, దీనికి ఎటువంటి అనుమతి లేదని డిప్యూటీ పోలీసు కమిషనర్ (డిసిపి) విశాల్ గున్ని హెచ్చరించారు. స్థానిక పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో డిసిపి మాట్లాడారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇచ్చిన ఛలో విజయవాడ కార్యక్రమానికి స్థానిక పోలీస్ అధికారుల వద్ద నుండి లేదా ప్రభుత్వం నుండి ఏ విధమైన అనుమతులు లేవన్నారు. విజయవాడ నగరంలో సెక్షన్ 144 సిఆర్. పి.సి., పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం.

మాట్లాడుతున్న డిసిపి విశాల్ గున్ని

నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయన్నారు. ఎవరైతే నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తారో వారిపై ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారంసెక్షన్ 143,290,188, ఆర్/డబ్ల్యు 149, సెక్షన్ 32 పోలీసు యాక్ట్. పిడిపిచట్టం (ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ యాక్ట్) సెక్షన్ 3 క్రింద కఠిన చర్యలు. తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తెలిసిన సమాచారం ప్రకారం కొంతమంది బయటి వ్యక్తులు ఈ ధర్నా కార్యక్రమములో చేరి హింసకు పాల్పడే అవకాశం కలదు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చాలాజరిగినాయి.ప్రస్తుతం ఉన్న శాంతి భద్రతల పరిస్థితుల దష్ట్యా ఏ విధమైన అనుమతులు లేవు.నగరంలో 2000 మంది పోలీస్ సిబ్బంది. సి.సి.కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, విడియోగ్రఫి మొదలగు వాటి ద్వారా నిఘా పెట్టి, పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతున్నది అంతేకాకుండా ఈ రోజు నుండి విజయవాడ వైపు వచ్చు వాహనాలు అన్నింటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం కూడా జరుగుతుందని డిసిపి పేర్కొన్నారు.

ఎపి టూరిజం అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ: ఎపి టూరిజం ఎక్స్‌లెన్స్ అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక సాంస్కృతిక అధికారి ఆర్.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎక్స్‌లెన్స్ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ట్రావెల్, టూరిజం ఇండస్ట్రీలోని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించి ప్రతిభ కనబరచిన, సేవల అందిస్తున్న వారు ఈ నెల 19వ తేది సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తులను సమర్పించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు www.aptourism.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

16న పెయింటింగ్ పోటీలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా గోరా సైన్సు సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ ఉదయం పది గంటలకు విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 'అండర్‌స్టాండింగ్ గ్లోబల్ క్లైమెట్ ఛేంజ్' అనే అంశంపై పోటీలు బెంజిసర్కిల్ వద్ద గల నాస్తిక కేంద్రంలో జరుగుతాయని పేర్కొన్నారు. ఈ పోటీలో ఏ వయసు వారైనా పాల్గొనవచ్చని, ఇతన వివరాలకు 9490754655కు సంప్రదించాలని సూచించారు.

మొదటిపేజీ తరువాయి

సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'

మొత్తం 19 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అనంతరం మండల కార్యాలయాల సముదాయంలో ఉపాధి హామీ పథకం కింద 12 అడుగుల విస్తీర్ణంలో చేపట్టిన వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం పనులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో జ్యోతి బసు, కెఆర్ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ బి.శివనారాయణ రెడ్డి, గుడివాడ ఆర్డిఓ పద్మావతి, డిఎల్‌డిఓ సుబ్బారావు, తహశీల్దార్ డి.వనజాక్షి ఎంపీడీవో జిఎస్వి శేషగిరిరావు, డ్వామా పీడీ జీవి సూర్యనారాయణ పాల్గొన్నారు.

మూడు ముళ్ల బాల్యం

ఇప్పటి వరకు 248 బాల్య వివాహాలు నమోదయ్యాయి. 2021లో 118, 2022లో 117 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాదిలో చాలా వరకు తగ్గినా ఇప్పటి వరకు 13 కేసులు తెరపైకి వచ్చాయి. అధికంగా నందిగామలో 10, కంచికచర్లలో 15, గుడివాడలో 17, మచిలీపట్నంలో 14, తిరువూరులో 13 చొప్పున బాల్య వివాహాలను అడ్డుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా బాల్య వివాహాల ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. మరీ ముఖ్యంగా రాజధాని ప్రాంతమైన విజయవాడ వంటి నగరంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

గత మూడేళ్ల కాలంలో మండలాల వారీగా కేసులు పరిశీలిస్తే అవనిగడ్డ 2, బంటుమిల్లి 8, చల్లపల్లి 4, గన్నవరం 1, ఘంటసాల 2, గుడివాడ 17, గుడ్లవల్లేరు 8, గూడూరు 2, కంకిపాడు 4, కోడూరు 1, కృత్తివెన్ను 6, మచిలీపట్నం 14, మొవ్వ 2, నాగాయలంక 1, నందివాడ 2, పామర్రు 3, పమిడిముక్కల 2, పెడన 6, పెదపారుపూడి 8, పెనమలూరు 1, ఉంగుటూరు 2, ఉయ్యూరు 5, ఏకొండూరు 9, చందర్లపాడు 4, చందర్లపాడు 4, గంపలగూడెం 6, జికొండూరు 6, ఇబ్రహింపట్నం 5, జగ్గయ్యపేట 9, కంచికచర్ల 15, మైలవరం 9, నందిగామ 10, పెనుగంచిప్రోలు 9, రెడ్డిగూడెం 5, తిరువూరు 13, వత్సవాయి 6, వీరుల్లపాడు 3, విజయవాడ రూరల్ 8, విజయవాడ సెంట్రల్ 5, విజయవాడ తూర్పు 8, విజయవాడ నార్త్ 5, విజయవాడ వెస్ట్ 5, విస్సన్నపేట 7 కేసులు వెలుగులోకి వచ్చాయి.

మరో వైపు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల్లోనే బాల్య వివాహాలకు పూనుకుంటున్నారు. మరీ ముఖ్యంగా పల్లెకార్లతో పాటు దళిత, గిరిజనుల్లో ఈ కేసులు వెలుగు చూస్తున్నాయి. గిరిజనుల్లో లంబాడ తండాల్లో అధికంగా జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. స్కూల్ డ్రాప్ అవుట్‌గా మారడం, చదువు మానేసి కూలీలుగా మారడం, పైచదువులు చదివించే ఆర్థిక స్థోమత లేకపోవడం, కట్న కానుకలు వంటి ఆర్థిక భారాల కారణాల వల్ల బాల్య వివాహాల వైపు తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

జి.ఉమాదేవి, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, ఎన్టీఆర్ జిల్లా

బాల్య వివాహాలను ఎప్పటికప్పుడు అడ్డుకుంటున్నాం. వీటిపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి తల్లిదండ్రులకు అవేర్‌నెస్ కలిగిస్తున్నాం. బాధితులైన బాలికలను పునరావాస కేంద్రాలకు పంపి చదువుతో పాటు ఉపాధి కల్పన చర్యలు తీసుకుంటున్నాం.

చవితి పందిర్లి అనుమతికి కౌంటర్ ఏర్పాటు

ప్రజాశక్తి-విజయవాడ

ఈ నెల 18న జరుగనున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్.టి.ఆర్.జిల్లా నగరంలో వినాయక పందిళ్ళు/మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వాహకులు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొందాలని నగర పోలీసు కమిషనర్ (సిపి) కాంతిరాణాటాటా కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... ఉత్సవ నిర్వాహకులకు సమయం తక్కువగా వుండటంతో వివిధ శాఖలు అయిన మున్సిపల్/పంచాయతీ, ఫైర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ శాఖ, పోలీస్ శాఖలు అనుమతుల కోసం వివిధ ప్రదేశాలలో వున్న ఆయా శాఖల వద్దకు వెళ్ళడం కష్టతరంగా ఉన్నందున, వివిధ శాఖలు అయిన మున్సిపల్/పంచాయతీ, ఫైర్ డిపార్ట్మెంట్, మరియు ఎలక్ట్రిసిటీ శాఖల అధికారులతో చర్చించి అన్ని శాఖల సమన్వయముతో ప్రజల, ఉత్సవ నిర్వాహకుల సౌకర్యార్థం వినాయక చవితి సందిళ్ళ ఏర్పాటు నిమిత్తం అన్ని శాఖల అధికారులందరితో కలిసి ఒకే ప్రదేశంలో అనుమతులకు ఆర్జీలను ఇవ్వడానికి మరియు అనుమతులు పొందడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వినాయక చవితి పందిళ్ళ ఏర్పాటు నిమిత్తం మున్సిపల్ /పంచాయతీ, ఫైర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ మరియు పోలీస్ శాఖల అధికారులతో కలిసి ఒకే ప్రదేశం అయిన బందర్ రోడ్ లో ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంకు ఎదురుగా ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమీకత పోలీస్ సేవా కేంద్రం లో అన్ని వివరాలతో కూడిన దరఖాస్తులు సమర్పించాలని కోరారు. సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు పూర్తిగా పరిశీలించిన మీదట అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈనెల 14 నుండి ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5. గంటల వరకు సమీకత పోలీస్ సేవా కేంద్రం పనిచేస్తుందన్నారు.

వర్సిటీ సమస్యలు పరిష్కరించాలని రెక్టార్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రెక్టార్ పి వరప్రసాద్ మూర్తిని కలిసి బుధవారం వినతి పత్రం సమర్పించారు. వర్సిటీ మెయిన్ క్యాంటీన్‌లో గల మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. అడ్మిషన్ల సమయంలో వచ్చే తల్లిదండ్రులకు ఎదురవుతున్న సమస్యల నేపథ్యంలో మరుగుదొడ్లను శుభ్రపరచాలని కోరారు. విద్యార్థులకు కోసం వచ్చే తల్లిదండ్రులకు వసతి సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు డి సంతోష్ కె ఆదిశేషు ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు డి ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామ్ దుర్గాప్రసాద్ యూనివర్సిటీ గర్ల్స్ కన్వీనర్ వందన పాల్గొన్నారు.

సాంకేతికత దేశాభివృద్ధికి కీలకం : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-తెనాలి

దేశ అభివృద్ధిలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో బుధవారం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యా ర్థులకు ఏర్పాటు చేసిన ప్రేరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తమ లక్ష్యాలకు అనుగుణంగా శ్రమించాలన్నారు. దేశానికి మంచి భవిష్యత్తు అందించేందుకు సివిల్స్, గ్రూప్స్ పై దృష్టి సారించాలన్నారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ, సామాజిక సేవ దృక్పథంతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ కె గిరిబాబు, అడ్మిన్ డీన్ డాక్టర్ ఎన్ కుమారస్వామి పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీజ్ పర్యటనకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబుఅధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర గవర్నర్ గౌరవ ఎస్ .అబ్దుల్ నజీర్ పర్యటన నేపథ్యంలో బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం రుద్రవరంలోని కృష్ణ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ భవనంలో అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, గవర్నర్ కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు పక్కనున్న గ్రీన్ రూము ఏర్పాట్లు, స్వాగత ఏర్పాట్లు పరిశీలించారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. ప్రాంగణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి, రిజిస్ట్రార్ వీర బ్రహ్మాచారి, ఆర్డీవో ఐ కిషోర్ పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయ విధానాలపై శిక్షణ

ప్రజాశక్తి-ఘంటసాల

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన్ కేంద్రం, ఘంటసాల వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా.బి. నవీన్ బుధవారం దాలిపర్రు గ్రామంలో గల పంచాయతీ భవనంలో సమీకత వ్యవసాయ విధానాలు వాటి ప్రాముఖ్యత అనే అంశం మీద రైతు మరియు మహిళా రైతులకు శిక్షణ కార్యక్రం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవీన్ మట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో గల సమస్యలు, వాటికీ కారణాలు, వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అనే వాటిని వివరించారు. సమీకత వ్యవసాయం అంటే ఏమిటి, దాని ముఖ్య ఉద్దేశ్యం, ప్రయోజనాలు, పరిస్థితుల ప్రభావం, దానియందు విభాగాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా. వి. మంజువాణి, డా. కె రేవతి, శ్రీ. జె. యశ్వంత్ కుమార్, జి.కృష్ణవేణి, రైతులు, విద్యార్థినులు స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, చందర్లపాడు మండలం, కొడవటికల్లు గ్రామానికి చెందిన రైతు అరిగెల తిరుపతయ్య (లేటు) కుమారుడు అరిగెల భూలక్ష్మి నారాయణ డాక్యుమెంట్ నెం. 906/2011 కొడవటికల్లు నుండి చందర్లపాడు బైక్‌పై వెళుతుండగా మార్గమధ్యంలో డాక్యుమెంట్ పోయినది. చందర్లపాడు మండలం కొడవటికల్లు గ్రామ రెవిన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ 267-1లో 0.65 సెంట్లు భూమి కలదు. డాక్యుమెంట్ దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కి తెచ్చి ఇవ్వగలరు.

ఇట్లు
అరిగెల భూలక్ష్మినారాయణ,
తండ్రి : అరిగెల తిరుపతయ్య (లేటు),
కొడవటికల్లు గ్రామం, చందర్లపాడు మండలం,
ఎన్‌టిఆర్ జిల్లా, సెల్ : 98486 19249

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 2వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 383/2022

బిట్వీన్ :
Bank of Baroda, Rep. by its Branch Manager, Machilipatnam ... వాది
And
M/s Hari Hara General Stores,
Rep. by its Proprietor, Tadikammila Gruha Lakshmi Narendra S/o Venkateswara Rao, R/o D.No. 25/538, Jagannadha puram, Machilipatnam. ...ప్రతివాది

పై నెంబరు దావాలో పైన తెలిపిన ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 20-09-2023న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 20-09-2023

కొనకళ్ళ రాధాకృష్ణ,
వాది తరపున న్యాయవాది
మచిలీపట్నం.

మచిలీపట్నం
ది.10-9-2023

టిడిపి నాయకుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-గుడివాడ : నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో రిలే నిరహరదీక్షలు చెప్పాట్టారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నందివాడ మండల నాయకులు రిలే నిరహరదీక్షలు చేస్తున్న వారికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి షేక్ ముజాహిద్, సర్పంచ్ కాకర్ల సురేష్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు షేక్ జానీషరీఫ్, మజ్జాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

వెనిగండ్ల అధ్వర్యంలో రిలే నిరహార దీక్షలు

టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అధ్వర్యంలో బుధవారం అయన స్వగృహం వద్ద రిలే నిరహర దీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ అక్రమంగా తమ నాయకుడిపై లేని పోని కేసులు పెట్టిన జగన్‌కు ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. ఈ దీక్షలో షేక్ ఇబ్రహీం, గడ్డం ప్రకాష్‌దాసు, బొంబాయి శ్రీను, అసిలేటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని

108 కోబ్బరికాయలు కొట్టిన తెలుగు మహిళ నాయకురాలు

చంద్రబాబు జైలు నుండి త్వరగా బయటికి రావాలని కోరుతూ తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు సాయిన పుష్పవతి దంపతుల అధ్వర్యంలో 108 కోబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం స్థానిక మొయిన్‌రోడ్డులోని శ్రీవిఘ్నేశ్వర దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అధ్వర్యంలో తెలుగు మహిళలు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు,తెలుగు మహిళ నేతలు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో టిడిపి నాయకులు పోరుబాట చేపట్టారు. నిరసనలో పాల్గొన్న తెదేపా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో వైకాపా కక్ష సాధింపు పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దొంతు చిన్న, గూడపాటి తులసి మోహన్, జాస్తి శ్రీధర్ రావు, నాని, సిపిఐ నాయకులు కాట్రగడ్డ జోషి తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి- ఉయ్యూరు** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీకి ప్రజలనుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించారని ఉయ్యూరు మాజీ చైర్మన్లు జంపాన పూర్ణచంద్రరావు, అబ్దుల్ ఖుద్దూస్ ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్కు వ్యతిరేకంగా పార్టీశ్రేణులు చేపట్టిన నిర సన కార్యక్రమాల్లో భాగంగా స్థానిక పార్టీ కార్యాలయంలో రెండవరోజు రిలే దీక్షలను జంపాన ప్రారంభించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు జంపాన గుర్నాధరావు, 20వ వార్డు కౌన్సిలర్ పండ్రాజు సుధారాణి, పార్టీ నాయకులు చక్కా సుబ్బారావు, రఫీ, చిట్టీ, మిట్టీ, అంజిబాబు, మాదినేని జ్యోతి తదితరులు దీక్షలో పాల్గొన్నారు. గౌతమ్ సంఘీభావం చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్ను నిరసిస్తూ పార్టీ నాయకులు చేస్తున్న రిలేదీక్ష కు దేవినేని గౌతమ్, దేవినేని స్మిత సంఘీభావం తెలిపారు. పార్టీ కార్యాలయంలో దీక్ష లో ఉన్న వారిని కలసి మద్దతు ప్రకటించారు.

తెలుగుదేశం పార్టీ సత్తా చూపుతాం : మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నారా చంద్రబాబు నాయుడు పై రాజకీయ ప్రేరేపిత కుట్రలో భాగంగా కక్ష పూరిత అరెస్ట్ కు నిరసనగా బుధవారం మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిరాహార దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వమే.. ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తోందన్నారు ఏపీలో వైసిపి అధికారం చేపట్టిన 2019 నుండి చీకటి రోజులు మొదలయ్యాయన్నారు. ఈ నిరసన దీక్ష లో మాజీ ఎంపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి.బాబా ప్రసాద్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ నియోజకవర్గంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నుండి వెళ్లే నిరాహార దీక్షలు ప్రారంభించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్ ప్రారంభించారు. సేవ్ ఆంధ్ర ప్రదేశ్ సేవ్ చంద్రబాబు తోడుగా నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలు అంటూ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ దీక్షలో పాల్గొన్న వారికి సాయంత్రం నాలుగున్నర గంటలకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ ఘంటసాల మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు పాల్గొన్నారు

బందరులో మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

గుడివాడలో దీక్ష చేస్తున్న వెనిగండ్ల రాము

అవనిగడ్డలో మాట్లాడుతున్న బుద్ధప్రసాద్

కిరణ్ మృతికి నివాళి

నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : బిళ్లనపల్లి టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు యెదురువాడ కిరణ్ (48) గుంటూరు అసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కిరణ్ తమ అధినేత చంద్రబాబు నాయుడును రాజమండ్రి జైలుకు రిమాండ్ విధించారనే వార్తతో ఆదివారం షాక్‌కు గురయ్యాడని బంధువులు తెలిపారు. తక్షణం గుంటూరు జీజీహెచ్ అసుపత్రికి తరలించగా వైద్యచికిత్స తీసుకుంటూ బుధవారం మతి చెందారు. కిరణ్ మతదేహంపై టీడీపీ జెండా కప్పి కార్యకర్తలు, నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెలివెలవెం కటేశ్వరరావు, సీనియర్ నాయకులు గొడ్డాటి పరశురామయ్య,అలపాటి వీరబ్రహ్మం, కాకుమాను గోపి, దేవినేని కిషోర్, కిలారు నరేష్, కూచిపూడి వెంకటేశ్వరరావు, కొల్లి చంద్రశేఖరరావు, రాంబాబు, గంగయ్య, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ఈవోపిఆర్‌డిగా వెంకటేశ్వరమ్మ బాధ్యతలు

ప్రజాశక్తి-గన్నవరం : మండల ప్రజా పరిషత్ గన్నవరం కార్యాల యంలో ఈవోపి ఆర్‌డిగా పసుపులేటి వెంకటేశ్వరమ్మ బుధవారం బాధ్య తలు స్వీకరించారు. పంచాయతీ కార్యదర్శులు ఆమెను కలిసి పుష్పగుచ్చలు ఇచ్చి శుభా కాంక్షలు తెలిపారు. ఈమె గతంలో ముస్తాబాద్ పంచా యతీ కార్యదర్శిగా పనిచేసి ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని క్రీడాపోటీల్లో పాల్గొనడం వల్ల సమిష్టి తత్వంతో పాటు పోరాటపటిమ పెంపొందుతుందని మండల విద్యాశాఖాధికారి (ఎంఈఒ) రాంబాలాసింగ్ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని హైస్కూల్లో మండలస్థాయి క్రీడాపోటీలు, నియోజకవర్గస్థాయి పోటీలకు జట్ల ఎంపికలను సర్పంచ్ పిల్లా అనితతో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. 14, 17 సంవత్సరాల వయస్సు కలిగిన బాలురు, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ తదితర విభాగాల్లో నిర్వహించి క్రీడాపోటీల్లో 13పాఠశాలల నుండి 300 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. గన్నవరం నియోజకవర్గ స్థాయిలో జరుగనున్న క్రీడాపోటీలకు వివిధ క్రీడాంశాల్లో మండలస్థాయి జట్లను ఎంపిక చేసినట్లు మండల క్రీడల సమన్వయకర్త పి. వెంకటేశ్వరరావు వివరించారు. క్రీడాపోటీలను వాయామోపాధ్యాయులు అక్కినేని రాఘవేంద్రరావు, బి.ఎస్. రామచంద్రుడు, ఎం.సుబ్బారావు, ఎం. వెంకటేశ్వరరావు, టీ.టాన్యాగిరి, కె.లక్ష్మణరావు, గణేష్, భాగ్యరాజు,బలరాం, చందు, స్వామి,నారాయణరావు తదితరులు పర్యవేక్షించారు.

ట్యాబెట్లు పంపిణీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల అన్నారు. బుధవారం పాడుముక్కల మండలంలోని మేడూరు, అయినపూరు పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జెసి భవిష్యత్తు విద్యార్థులు చేతుల్లోనే ఉందని ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. ఆశ వర్కర్లు పాఠశాల కి వెళ్లి ఎప్పటికప్పుడు మందులు పంపిణీ చేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రమణి ,అయినపూర్లు శివకుమారి, మేడూరులో కష్ణవేణి ,ఉపాధ్యాయులు సిఆర్ఎం టి కొండవీటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : వాలీబాల్, కబడ్డీ మండల స్థాయి పోటీలు పమిడిముక్కల ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని తాడంకి, అగినపర్రు, మేడూరు, కపిలేశ్వరపురం పాఠశాల కలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ గల విద్యార్థులను పమిడిముక్కల ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కేశవ నారాయణ అభినం దించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యా యులు నారాయణ, రవీంద్ర, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : ఆపదలో ఉన్న వారికి చేయూతనందిచి ఆదుకోవడమే మానవత సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర కన్వీ నర్ మారుబోయిన కోటేశ్వరరావు తెలిపారు.అప్పనవీడు గ్రామానికి చెందిన పోలపాటి రవి కి పోలియో కారణంగా కాళ్లకు ఆపరేషన్ నిమిత్తం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నుంచి 6,500 వేల రూపాయలు మానవతా చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు చేతుల మీదుగా బుధవారం ఉదయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్ష కార్యదర్శులు కూరెళ్ళ సుబ్బాచారి, కళ్ళేపల్లి నారాయణరావు ,ట్రజరర్ పాబోలు గణేష్ బాబు,జే.వి.వి సత్యనారాయణ,కే వి సుబ్బారావు, కొట్నాని రామచంద్ర రావు,వేగిరెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న మారుబోయిన కోటేశ్వరరావు

సానుకూల ధోరణితో ముందుకు రావాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి 65 మార్గంలో నిడుమోలు వద్ద ఉన్న మసీదు తొలగింపు పై మరలా ఒకసారి ఆలోచించి సానుకూల ధోరణితో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మసీదు కమిటీ ప్రతినిధులను కోరారు. బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలసి నిడుమోలు మసీదు కమిటీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నిడుమోలు మసీదు కమిటీ అధ్యక్షులు తాజ్ ముల్లా షరీఫ్, కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞపన పత్రం, రికార్డులు అందజేసి మాట్లాడుతూ మసీదు ప్రాంతంలో 400 సంవత్సరాలుగా ఖబరస్తాన్ ఉన్నదని, 2008 సంవత్సరం నుంచి జాతీయ రహదారిలో పోకుండా కాపాడాలని కోరుతూ పోరాటం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో హైకోర్టుకు కూడా వెళ్లడం జరిగిందని మసీదు, సమాధుల ప్రాంతాన్ని తొలగించకుండా అలైన్మెంట్ మార్చి పరిష్కార మార్గం చేయాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివద్ధిలో భాగంగా జాతీయ రహదారి నిర్మాణం జరగాల్సిందేనని, కుదరదు అంటే సరిపోదని చెప్పారు. ఏదైనా నష్టపరిహారం గాని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గాని కావాలని కోరితే బాగుంటుందన్నారు. తాను వచ్చే సోమవారం మసీదు ప్రాంతాన్ని పరిశీలిస్తానన్నారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో రాధిక, మొవ్వ తహసిల్దార్ ఆంజనేయ ప్రసాదు, సర్వేయర్ ఇమ్రాన్ ఖాన్ ,మసీదు కమిటీ కార్యదర్శి ఇక్బాల్ బాషా, సభ్యులు మాబు సుభాని, అబ్దుల్ కలాం, మసీదు ఇమామ్ సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

17న చదరంగం పోటీలు

ప్రజాశక్తి - మైలవరం : ఈ నెల 17వ తేదీన లిటిల్ చాంప్స్ అకాడమీ, విజయవాడ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైలవరం వివేకానంద స్కూల్ 13 బాల బాలికలకు చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు వివేకానంద స్కూల్ కరెస్పాండెంట్ పి.రాజారెడ్డి బుధవారం తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. వివరాలకు 9030308822, 9391378877 నంబర్లను సంప్రదించాలని కోరారు.

వర్షపునీరు నిలువకుండా చర్యలు

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమలోని ప్రాంతాల్లో వర్షపునీరు నిలువకుండా తగిన చర్యలు తీసుకుంటామని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పశ్చిమ నియోజవర్గంలో రెండు రోజులు వర్షాలు పడిన సందర్భంలో నియోజకవర్గంలోని 41వ డివిజన్‌లో 72 పాకల ఏరియా, 43వ డివిజన్‌లో ఓల్డ్ హెచ్‌బి కాలనీ, 44వ డివిజన్‌లో లేబర్ లేబర్ కాలనీ, 53వ డివిజన్‌లో నూర్ ఉల్‌హక్ (డ్రైన్) వీధి తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి ప్రజలు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్న నేపథ్యంలో పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ నియోజకర్గస్థాయిలో గతంలో గణపతిరావు రోడ్డు, కెటి రోడ్ ముంపునకు గురయ్యేవని, నేడు ముంపును నివారించేందుకు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, అయా డివిజన్ల కార్పొరేటర్లు ఎండి ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, మైలవరపు రత్నకుమారి దుర్గారావు, మహదేవు అప్పాజీరావు, శీరంశెట్టి పూర్ణచంద్రరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లపట్టాల సమస్యకు మోక్షం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణం 5వ వార్డు వై వై కాలనీ వాసుల దీర్ఘకాలిక సమస్య అయిన ఇళ్లపట్టాల సమస్యకు ఎట్టకేలకు కదలిక మొదలైంది. ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలో బుధవారం 5వ వార్డు వై వై కాలనీ వాసులు ఇళ్ల స్థలాల యజమానులతో సమీక్షా సమావేశం రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎంఎల్ఎ, టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ 1977 సంవత్సరం ఇందిరాగాంధీ హయాంలో వైవై కాలనీ వాసులకు సర్వే నెంబర్ 322లో సుమారు 250 కుటుంబాలకు పైగా ఒక్కొక్కరికి 5 సెంట్ల స్థలాన్ని వారికి కేటాయించినట్లు తెలిపారు. ఆ తర్వాత జరిగిన కొన్ని పరిణామాల వలన కొందరి చేతులు మారడంతో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేకపోయిందని, రెండు, మూడు సార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు త్వరితగతిన కాలనీవాసులకు పట్టాలిచ్చేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఖాజా

సిఎంను కలిసిన ఖాజా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ షేక్ ఖాజా బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 9వ తేదీన జరిగిన వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ (ముతావల్లి కోటా)లో డైరెక్టర్‌గా అధిక మెజార్టీతో షేక్ ఖాజా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయవాడ ఏ-కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం జగన్‌ను ఖాజా కలిసి పుష్పగుచ్ఛం అందించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఖాజాను సీఎం జగన్ ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రుహుల్లా, వైసిపి నాయకులు ఆంజనేయ రెడ్డి కూడా సీఎంను కలిసినవారిలో ఉన్నారు.

20న ఎఎన్ఆర్ సెంటినరీ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దివంగత నటులు అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకొని ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలుగు సినిమా వేదిక సంస్థలు సినీ రంగంతో పాటు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారిని ఎఎన్ఆర్ సెంటినరీ పాన్ ఇండియా అవార్డ్స్ పేరిట ఈ నెల 20వ తేదీన హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ ఆడిటోరియంలో సత్కరించనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శతజయంతి వేడుక పోస్టర్‌ను మాజీ కేంద్రమంత్రి పురందేశ్వరి విజయవాడలో ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో జరిగే ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేయనున్న పురందేశ్వరి మాట్లాడుతూ తనకు బాబాయి వంటి మహానటులు అక్కినేని శతజయంతి వేడుకకు ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు అందించే ఈ సత్కారం మేధావి అయిన బాబాయికి నిజమైన నివాళి అని అన్నారు. ఎఫ్‌టిపిసి ఇండియా అధ్యక్షులు చైతన్య జంగా, తెలుగు సినిమా వేదిక వ్యవస్థాపకులు వీస్ వర్మ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న పురందేశ్వరి, తదితరులు

పాకలపాటి మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర పరిశ్రమ మూల స్తంభాలలో ఒకరైన అక్కినేని శతజయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరోసర్జన్ పువ్వాడ రామకృష్ణ, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు పాతూరు నాగభూషణం, డాక్టర్‌రాంచంద్ పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా రెజ్లింగ్ సెలక్షన్స్‌కు స్పందన

ట్రయల్స్‌కు 250 మంది రెజ్లర్లు హాజరు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) పూర్వ కష్ణాజిల్లా రెజ్లింగ్ అండర్-14, 17 కేటగిరీల బాలబాలికల జట్ల ఎంపిక ట్రయల్స్ బుధవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఈ ఎంపికలకు జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చరిత్రలో మొదటిసారిగా, జిల్లా ఎంపిక ట్రయల్స్‌కు 250, అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాల ఆవరణలోని ఓల్డ్ స్టూడెంట్స్ హాల్లో ఎస్‌జిఎఫ్ఐ కష్ణా జిల్లా కార్యదర్శి తోట అజయ్, నున్న జెడ్‌పిహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి ఎంపిక ట్రయల్స్‌ను ప్రారంభించారు. జిల్లా జట్లను ఎంపిక చేసేందుకు 125 మ్యాచ్‌లు నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సాప్) పల్నాడు

సెలక్షన్స్‌కు హాజరైన రెజ్లర్లు

జిల్లా రెజ్లింగ్ కోచ్ కె.మనోహర్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగాయి. మ్యాచ్‌లు ముగిసిన అనంతరం కష్ణా జిల్లా రెజ్లింగ్ అండర్-14, 17 ఏళ్ల బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎస్‌జిఎఫ్ఐ కష్ణా జిల్లా కార్యదర్శి తోట అజయ్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు నున్నలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌లో అండర్-14, 17 బాలబాలికల రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నామని, ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్ర ఛాంపియన్‌షిపలు జరుగుతాయని రెజ్లింగ్ టోర్నీతో రాష్ట్రంలో ప్రారంభమవు తాయన్నారు. ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి మాట్లాడారు. ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్లు టి.విజయవర్మ, టి.శ్రీలత, హైస్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సూరపనేని రవిప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా ఫిజికల్ డైరెక్టర్ల సంఘం అధ్యక్షుడు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రమాణాలే ప్రభుత్వ లక్ష్యం

ఎపి ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రా రెడ్డి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కే హేమచంద్రారెడ్డి అన్నారు. ఉన్నత విద్యారంగానికి సంబంధించిన వివిధ కోర్సులను ఉచితంగా అందించే లక్ష్యంతో ఎపి ఉన్నత విద్యామండలి సైలర్ అకాడమీతో ఒప్పందం చేసుకుంది. ఈ నేపథ్యంలో దానిపై కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు వివరించేందుకు విజయవాడ కెబిఎన్ కళాశాలలో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఆచార్య కే.హేమచంద్రా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులు, నూతన ఆవిష్కరణల నేపథ్యంలో అన్ని రంగాల్లోనూ నూతన విధానాలు ఆరంభమవుతున్నాయన్నారు. కేవలం తరగతి బోధన, సాధారణ ప్రయోగాలు, పాత విద్యా బోధనా పద్ధతులను పక్కన పెట్టి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అనేక నూతన

మాట్లాడుతున్న ఎపి ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రా రెడ్డి

విధానాలను ప్రారంభించినట్లు తెలిపారు. నూతన కోర్సులను ఆన్‌లైన్‌లో చేసుకునేందుకు వీలుగా ఉన్నత విద్యామండలి పలు సంస్థలతో ఒప్పందాలను చేసుకుంటుందన్నారు. దీనికి సంబంధించి తమ ఓపెన్ లెర్నింగ్ క్యాంపస్ ఏపీ ఉన్నత విద్యామండలితో ఒప్పందం చేసుకొని అనేక కోర్సులను అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. విద్యావేత్త అర్చనాభకూరన్ మాట్లాడుతూ నూతన విద్యావిధానంలో నూతన విధానాలపై వివరించారు. కార్యక్రమానికి కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు స్వాగతం పలికారు. ఉన్నత విద్యామండలి అకాడమిక్ ఆఫీసర్ డాక్టర్ డాక్టర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

20 వేల మైలురాయిని అధిగమించిన నిఫ్టీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నిఫ్టీ 50 తొలిసారిగా 20 వేల మైలురాయిని అధిగమించిందనీ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎండి, సీఈఓ ఆశిష్‌కుమార్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టాక్ ఇండెక్స్ నిఫ్టీ 50, చారిత్రాత్మక, ముఖ్యమైన మైలురాయిని చేరుకుంటూ 20 వేల మార్క్ ను అందుకుంది అన్నారు.. గత 27 సంవత్సరాలలో నిఫ్టీ 50 యొక్క పురోగతి, మరీ ముఖ్యంగా ప్రారంభ సూచీలు వెయ్యి వద్ద ప్రారంభించబడినప్పటి నుండి, ఈ మార్క్ కోసం చూస్తున్నామని అన్నారు. , విదేశీ పెట్టుబడిదారులు ఉంచిన నమ్మకానికి, దాని నియంత్రణ, న్యాయ వ్యవస్థ యొక్క న్యాయమైన, సమర్థవంతమైన, పారదర్శకమైన, తక్కువ ఖరీదు, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే, క్రమబద్ధమైన మార్కెట్ ప్లేస్ గా నిలిచిందనీ అన్నారు. ఇది ప్రపంచంలో అత్యుత్తమమైన వాటి కంటే మెరుగైనది, వర్తక సాంకేతిక పరిజ్ఞానాల పరంగా మాత్రమే కాకుండా కార్పొరేట్ పాలనలో కూడా ప్రపంచంలోని అత్యుత్తమంగా నిలిచింది.అని తెలిపారు. . నిఫ్టీ 50 ఇండెక్స్‌లో కనిపించే విధంగా మార్కెట్లు ఆ పురోగతిని ప్రతిబింబిస్తూనే ఉంటాయి" అని పేర్కొన్నారు.

ఓటర్ల జాబితాపై సమీక్ష

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎలక్ట్రికల్ రిజిస్ట్రేషన్ అధికారి రవీంద్రరావు అధ్యక్షతన బుధవారం నందిగామ రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో నందిగామ నియోజకవర్గ పొలిటికల్ పార్టీస్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ లెవెల్ ఆఫీసర్స్‌తో హౌస్ టూ హౌస్ సర్వేలో వచ్చిన క్లెయిమ్స్‌ను పరిశీలించి పరిష్కరిస్తున్నారు అని నందిగామ ఆర్డీవో రవీంద్రరావు పేర్కొన్నారు. ఇంకా ఎవరు అయినా కొత్త ఓటర్లు, మరణించి తొలిగించవలసిన ఓట్లను తెలిపారు. ఈ సమావేశంలో ఎఇఆర్ఓస్, నియోజకవర్గంలోని పొలిటికల్ పార్టీ నాయకులు కోట వీరాబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు నరేంద్ర కటారపు గోపాల్ వైసిపి నాయకులు రాము, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ పాల్గొన్నారు.

ఆక్రమణలపై అర్జీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: డాక్టర్స్ రోడ్డులోని ఆక్రమణలు కీలక దశకు చేరుకుని పాదచారులకు, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని సామాజికవేత్త కర్రపాటి వెంకట శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేందర్‌కు అర్జీని అందజేసినట్టు తెలిపారు. ముఖ్యంగా యాక్సిస్ బ్యాంక్ ఎటిఎం కార్నర్ చుట్టూ, గణనీయమైన ఆక్రమణ సమస్యను ఎదుర్కొంటోందని అన్నారు. పట్టణంలో రెండో అత్యధిక ట్రాఫిక్ కలిగిన డాక్టర్స్ రోడ్డుపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించవలసిన అవసరం ఉందని అన్నారు. జగ్గయ్యపేటలో డాక్టర్స్ రోడ్డు అధిక ట్రాఫిక్ మార్గం అయినందున, ట్రాఫిక్ సజావుగా ఉండటానికి, నివాసితుల శ్రేయస్సును కాపాడటానికి ఆక్రమణలు లేకుండా ఉండేలా చూసుకోవడం చాలా కీలకమని, ఈ సమస్యను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరారు.

డ్రెయినేజీ పనులు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 27వ వార్డు సత్యన్నారాయణపురంలో నూతనంగా నిర్మిస్తున్న నూతన డ్రెయినేజీ పనులను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు సుమారు 10 లక్షల పురపాలక సంఘ నిధుల ఖర్చుతో ఈ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టినట్లుగా తెలిపారు. ఈ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. రోడ్లు, డ్రైన్లు, పైప్ లైన్లు మొదలగు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో అవసరమైన ప్రదేశాలను గుర్తించి నూతన పైప్‌లైన్లు ఏర్పాటు, డ్రైనేజి వ్యవస్థ మెరుగు పరిచేందుకు, రోడ్ల నిర్మాణ పనులు మొదలగు అభివృద్ధి పనులకు శ్రీకారం చూడుతున్నట్లుగా తెలిపారు.

ధర్మకర్తల మండలి సభ్యుల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - గంపలగూడెం : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ధర్మకర్తల మండలి సభ్యులుగా పనిచేయుటకు ధర్మాదాయ, దేవాదాయ, శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. బుధవారం వచ్చిన ఈ నోటిఫికేషన్లో ఆసక్తి ఉన్నవారు దేవాదాయ, ధర్మాదాయ రామారావు పేట కాకినాడ వారికి అర్జీ చేసుకోవాలని ఆలయ సహాయ కమిషనర్ దాసరి (శ్రీరామ వరప్రసాద్ తెలిపారు. అక్టోబర్ 4వ తేదీలోగా అప్లై చేసుకోవాలి అన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.